21న అశ్వారావుపేట మండల సర్వసభ్య సమావేశం

అశ్వారావుపేట, జూన్ 15: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 21 న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మధ్యా హ్నం 2.00 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో రావాలని కోరారు.

నేడు మెగా వైద్య శిబిరం

భద్రాచలం, జూన్ 15: పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న శ్రీసురక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వెరికోస్ వెయిన్స్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు డాక్టర్ లోకేష్ అక్కినేని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కోసం 9069313333 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఎన్డీ పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన

టేకులపల్లి, జూన్ 15: మండలంలోని గంగారం పంచాయతీ సంపత్ నగర్‌లో సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయానికి ఆ పార్టీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు. ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామచందర్, నాయకులు వినోద్, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

అశ్వారావుపేట రూరల్, జూన్ 15: మండలంలోని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులైన్స్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు మారుతి లలిత, ప్రభుత్వ వైద్యులు రాందాసు నాయక్, దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు విరిగిన స్తంభాలు

అశ్వారావుపేట రూరల్, జూన్ 15: మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో శనివారం ఈదురు గాలులకు రెండు విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ప్రాణం తీసిన ఓవర్‌టేక్

రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి
మరో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మృతుడు సుంకే రమేశ్ (ఫైల్)

మృతదేహాన్ని లారీ నుంచి బయటకు తీసుకొస్తున్న పోలీసులు

అశ్వారావుపేట, జూన్ 15: ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో ఒక లారీ డ్రైవర్ అక్కడికక్కడు మృతి చెందాడు. మరో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఇది జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు నుంచి ఒడిశాకు సిమెంట్ లోడుతో లారీ వెళ్తున్నది. శ్రీరంగాపురం గ్రామం వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేస్తున్నది. ఈ ప్రయత్నంలో, ఎదురుగా విశాఖపట్నం నుంచి ఖమ్మం వెళుతున్న మరో లారీని ఢీకొంది. ఈ రెండు లారీలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన లారీ డ్రైవర్ సుంకే రమేష్(40) అక్కడికక్కడే మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా జిల్లా ఆత్మకూర్‌కు చెందిన మరో లారీ డ్రైవర్ భయ్యా మధు, క్యాబిల్‌లో చిక్కుకున్నాడు. అతడి రెండు కాళ్లు, చేతులు విరిగాయి. విషయం తెలిసిన వెంటనే ప్రమాద స్థలానికి సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సై శ్రీరాముల శ్రీను చేరుకున్నారు. లారీ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్ మధును స్థానికుల సాయంతో బయటకు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. రమేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రుడు మృతి

అశ్వారావుపేట, జూన్ 15: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆస్పత్రిలో మృతి చెం దాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. కల్లూరు మండలం లోకవరం గ్రామస్తుడు కోలా నరసింహారావు(40) అశ్వారావుపేట మిషన్ భగీరథ యూనిట్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 10న స్వగ్రామం వెళ్లేందుకు హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఎక్కాడు. నారంవారిగూడెం సమీపంలో రోడ్డు పక్కన ఆగిన లారీని ఈ వ్యాన్ బలంగా ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న కోలా నరసింహారావు, దామాల రాంబాబు, డ్రైవర్ శ్రీను గాయపడ్డాడు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నరసింహారావు శనివారం మృతి చెందాడు. పంచానామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. కేసును ఎస్సై శ్రీరాముల శ్రీను దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడా పాఠశాల ప్రవేశాల కోసం ఆటలపోటీలు

జూలూరుపాడు, జూన్ 12 : తెలంగాణలోని హఖీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 21, 22వ తేదీల్లో మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ ఒకటి 2015 నుంచి ఆగస్టు 2016 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. పాఠశాల స్టడీ సర్టిఫికెట్ తీసుకొని జూలూరుపాడు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించే మండలస్థాయి పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసి అక్కడ గెలుపొందిన వారికి క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఇఫ్టూ రెండో మహాసభ విజయవంతం

పాల్వంచ, జూన్ 15 : పాల్వంచలోని కేటీపీఎస్ హాల్‌లో భారత కార్మిక సంఘాల సమూక్య(ఇఫ్టూ) పాల్వంచ ఏరియా రెండో మహాసభ బి మల్సూర్ అధ్యక్షతన శనివారం విజయవంతంగా జరిగింది. సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, ఆర్.మధుసూధన్‌రెడ్డి, వై.గోపాలరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. 18గంటల పనిదినాన్ని అమలు చేసేందుకు చూస్తోందని అందరూ ఏకమై పోరాడాలని కోరారు. కార్యక్రమంలో ముద్దా భిక్షం, రమేశ్, రాంబాబు, శ్రీనివాస్, సంజీవరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్లను సందర్శించిన జీఎం

పనులను పరిశీలిస్తున్న ఏరియా జీఎం

రామవరం, జూన్ 15 : సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు శనివారం రామవరం కమ్యూనిటీ హాల్, సీఆర్‌పీ క్యాంపులోని పాత కమ్యూనిటీ హాళ్లను సందర్శించారు. సుమారు రూ.25 లక్షలతో జరుగుతున్న సివిల్ మరమ్మతుల పనులను తనిఖీ చేశారు. రామవరం కమ్యూనిటీహాల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగుల శుభకార్యాల కోసం సిద్ధపర్చాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం సీహెచ్ రామకృష్ణ, అధికారులు మధుసూదన్, రాజారాం, ఏరియా ఎస్ఎస్‌వో శ్రీనివాస్, సివిల్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం అర్బన్, జూన్ 15 : టీజీఎస్ ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కొత్తగూడెం డిపోలో రాష్ట్ర యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్ బాబు జెండాను ఎగురవేశారు. భాస్కర్‌రావు, ఆర్ఎన్ సింగ్, జీఆర్ బాబు, సైమన్ శ్రీను, రవి, నరేశ్, గోపీకృష్ణ పాల్గొన్నారు.

'నీట్' గ్రేస్ మార్కులు రద్దు కాదు...

పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

భద్రాచలం, జూన్ 15: దేశంలో నీట్ పరీక్షల గందరగోళంపై కేంద్ర ప్రభుత్వం గ్రేస్ మార్కులు పొందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేయడం వద్దని, పేపర్ లీకేజీపై విచారణ జరపాలని సుప్రీంకోర్టుకు తెలపడం కాదని, నీట్‌పేపర్ ఎలా లీక్ అయిందో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంద్ర భూపేందర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 23న తిరిగి పరీక్ష నిర్వహించి, 30న ఫలితాలు వెల్లడిస్తామని చెప్పడం సరికాదన్నారు. నీట్ పరీక్షలపై విద్యార్థులకు, ప్రజలకు అనుమానాలు ఉన్నాయని, వాటిని వెంటనే నివృత్తి చేయాలని కోరారు. ఎన్‌టీఏ ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమన్నారు. పరీక్ష కంటే ముందే బీహార్‌లోని పాట్నాలో 13మందిని పేపర్ లీకేజ్ విషయంపై అరెస్ట్ చేశారన్నారు. హర్యానాలో ఒకే సీరియల్ నెంబర్ కలిగిన 8మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయన్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఇలాంటి లీకేజ్ అంశాలు బయటకు వచ్చాయన్నారు. వీటన్నింటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడమంటే నీట్ అవకతవకలను పక్కన పెట్టడమే అవుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజ్ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే పూర్తి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని, ప్రస్తుతం ఉన్న ఎన్‌టీఏ చైర్మన్, డైరెక్టర్లను ఆ పదవి నుంచి తప్పించాలని అన్నారు. కార్యక్రమంలో చందు, వర్ధన్, పవన్, దినేష్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులదే పెత్తనం
ప్రొఫెసర్ యుగల్ రాయలు

మాట్లాడుతున్న వక్తలు

పాల్వంచ, జూన్ 15 : ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లోనే పెట్టుబడిదారులు పెరిగిపోయి పెత్తనం మొదలుపెట్టారని ప్రొఫెసర్ యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న సీపీఐ జిల్లాస్థాయి శిక్షణా తరగతుల్లో రెండోరోజు నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వరంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంలో వ్యవస్థ గాడి తప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని అన్నారు. శిక్షణ తరగతుల్లో బొల్లోజు అయోధ్య, ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, పుల్లారెడ్డి, సలీం, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మదీనానగర్ బస్తీలో వైద్యశిబిరం

మణుగూరు టౌన్, జూన్ 15: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ముత్యాలమ్మనగర్ పంచాయతీ మదీనానగర్‌బస్తీలో సింగరేణి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ రవికుమార్ 72 మందికి వివిధ రోగాలకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి తన బాధ్యతతో ప్రభావిత గ్రామాల ప్రజలకు వైద్య సేవలందిస్తోందన్నారు. దోమలు వృద్ధి చెందకుండా నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం'

మాట్లాడుతున్న లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం టౌన్, జూన్ 15 : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. న్యాయవాదులు మెండు రాజమల్లు, కాసాని రమేశ్, హెచ్ఎం వసంతలక్ష్మి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి అంగన్‌వాడీ సిబ్బంది సహకరించాలి

చర్ల, జూన్ 15: సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందికి అంగన్‌వాడీ సిబ్బంది సహకరించాలని సత్యనారాయణపురం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దివ్యన యన అన్నారు. శనివారం ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన ఎన్‌డీడీ సమావేశంలో ఆమె మట్లాడారు. ప్రతి గ్రామంలో సిబ్బందితోపాటు ఆశా కార్యకర్తలు ఉన్నారని, లేని చోట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో ఐసీడీఎస్ సీడీపీవో చైతన్య, ఆయుష్ వైద్యురాలు పూజ, డీపీఎంవో చింతా సత్యనారాయణ, హెచ్ఈవో వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సౌమ్య, స్వరూప, ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జూన్ 15: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు స్వర్ణ తులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన,ఆరగింపు, సేవాకాలం, నిత్య బలిహరణం, నిత్య హోమలు తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న 43మంది దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రాజుపేట కాలనీ సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలం, జూన్ 15: పట్టణంలోని రాజుపేట కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే వెంకట్రావుకు మాజీ ఎంపీటీసీ జ్యోతి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యలను తెలిపి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, బోగాల శ్రీనివాసరెడ్డి, రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాదారులకు రుణాలు ఇవ్వాలి

వినతిపత్రం ఇస్తున్న లక్కినేని

టేకులపల్లి, జూన్ 15: పోడు పట్టాదారులకు పంట రుణాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు శనివారం మండలంలోని బోడు గ్రామంలోగల ఏపీజీవీబీ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. మాజీ సర్పంచ్ ఈసం హనుమంతు, నాయకులు బర్మావత్ శివకృష్ణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

విత్తనాలు నాటుతున్న కూలీలు

చండ్రుగొండ, జూన్ 15: మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పోకలగూడెం, వెంకటియా తండా, మంగయ్యబంజర, గానుగపాడు, తుంగారం, రావికంపాడు, గుర్రంగూడెం, బెండాలపాడు , తిప్పనపల్లి, గ్రామాల్లో దుక్కుల్లో పత్తి విత్తనాలు నాటే పనుల్లో రైతులు, కూలీలు నిమగ్నమయ్యారు. మండలంలో పత్తి, వరి,మిరప, కూరగాయాలు పంటలను సాగు చేస్తున్నారు. వ్యవసాయ కూలీలకు , అరకలకు, ట్రాక్టర్లకు డిమాండ్ ఏర్పడింది.

'పామాయిల్ కమిటీలోకి 'జారే'ను తీసుకోవాలి'

దమ్మపేట, జూన్ 15: పామాయిల్ అడ్వయిజరీ కమిటీలోకి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను తీసుకోవాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పామ్ గ్రోవర్స్ సొసైటీ నాయకులు మహేశ్వరరెడ్డి, పుల్లయ్య, తాతారావు ప్రభుత్వాన్ని కోరారు. వారు శనివారం దమ్మపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగవుతున్నది అశ్వారావుపేట నియోజకవర్గంలోనేనని, రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు ఇక్కడే ఉన్నాయని అన్నారు. ఇక్కడి పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి అడ్వయిజరీ కమిటీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఉండడం మంచిదని అన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, జూన్ 15: స్థానిక గిరిజన గురుకుల బాలుర కళాశాల మైదానంలో టీ 10 క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జీలుగుమిల్లి, మందలపల్లి, కొడిసెలగూడెం జట్లకు బహుమతులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రదానం చేశారు.

నీటి ట్యాంకులు, తోపుడు బండ్లు అందజేత

మణుగూరు టౌన్, జూన్ 15: మణుగూరు వాసవీక్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బుగ్గ, రేగులగండి గ్రామాల్లో నీటి ట్యాంకులు, నిరుపేదలకు తోపుడు బండి, ట్రాఫిక్ పోలీస్‌కు రక్షణ కవచాలు, విద్యార్థులకు పుస్తకాలను గుట్టమల్లారం గాయత్రీదేవి ఆలయంలో అందజేశారు. కార్యక్రమంలో డాన్ టూ డస్క్ ఇన్‌చార్జి శ్రీనివాస గుప్తా, ఇంటర్నేషనల్ ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ బండారు నర్సింహరావు, ఆయా క్లబ్‌ల ప్రతినిధులు కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గపరపు అంజలి, శ్యామ్, చలపాటి దోసపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ సందర్భంగా పారిశుధ్య పనులు

కొత్తగూడెం అర్బన్, జూన్ 15 : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సీపీఐ మున్సిపల్ కౌన్సిల్ తరపున సెంట్రల్ వర్క్‌షాప్ దగ్గర శనివారం పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈద్గా పరిసరాల్లో చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు, చారి, విజయ్, ఈద్గా కమిటీ కోశాధికారి మహ్మద్ యూసుఫ్, రామారావు, అబ్దుల్ రబ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

HOUSE FOR SALE

★ఈస్ట్ ఫేసింగ్, 311 గజముల ప్లాట్‌లో 3BHK పూర్తి వాస్తుతో స్వయంగా కట్టిన ఒరిజినల్ టేకు తలుపులు, కిటికీలు, కప్ బోర్డులు, సోలార్ ఇన్వెర్టర్ ఇల్లు ముస్తఫానగర్, శ్రీరామ్ నగర్ కాలనీ, రోడ్ నెం.9లో అమ్మకానికి ఉంది. సెల్ : 9052267127
KMM

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

MEMO LOST

I, CHAMAKURI SRIKANTH, S/o. Rambabu, R/O: H.No. 6-180, Pindiprolu Village, Tirumalayapalem Mandal, Khammam District. I lost my Original Intermediate Long Memo (Roll No :2043215862) in the surrouning areas of Pindiprolu village,. Those who found it please inform to below number.
Cell : 9010014643

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మాట్లాడుతున్న తహసీల్దార్ స్వాతి బిందు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జూలూరుపాడు, జూన్ 12 : వానకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ స్వాతిబిందు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 20వ తేదీన డీ వార్మింగ్ డే సందర్భంగా మండలవ్యాప్తంగా 0 నుంచి 19సంవత్సరాల వయస్సు కలిగిన 11,050 మందికి నులిపురుగుల నివారణ మందును పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యుడు రాఖేష్, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎంపీవో తులసీరామ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

పినపాక, జూన్ 15: విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని మల్లారం గ్రామంలో శనివారం చోటుచేసుకున్నది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారం గ్రామానికి చెందిన మద్దెల వెంకటరమణ (48) ఇంట్లో విద్యుత్ మోటార్‌ను ఆన్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను పినపాక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పుడికే వెంకటరమణ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. వెంకటరమణ భర్త కొంతకాలం క్రితం మృతిచెందాడు.

ఐదుగురి బైండోవర్

పర్ణశాల, జూన్ 15: మండలంలోని కాశీనగరం, గోవిందాపురం, పేరాయిగూడెం గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్సై సాయిరాం శనివారం తహసీల్దార్ చంద్రశేఖర్ ఎదుట హాజరుపర్చగా వారిని బైండోవర్ చేశారు.

ఫేక్ కాల్స్‌తో మోసపోవద్దు

అశ్వారావుపేట టౌన్, జూన్ 15: ప్రభుత్వ అధికారుల మంటూ కొందరు ఫేక్ కాల్స్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సీఐ జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని నమ్మి మోసపోవద్దని వ్యాపారులను హెచ్చరించారు. 'ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ నుంచి. లైసెన్స్ తీసుకోవాలి' అని, వ్యాపారులకు ఆగంతకులు ఫోన్ చేసి బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసిన విషయం తమ దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. ఇలా ఎవరైనా కాల్ చేస్తే స్పందించద్దని, పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి

దమ్మపేట, జూన్ 15: పేకాట స్థావరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఎస్సై సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని నాగుపల్లి గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12140, ఎనిమిది మోటర్ సైకిళ్లు, పేక ముక్కలు స్వాధీనపర్